# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-05-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భారత్‌లో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈరోజు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు.**
3. **పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.**
4. **భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.**
5. **ఆంధ్రప్రదేశ్‌లో జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దుకాణాల నుండే రేషన్ సరఫరా చేస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.**

==========================

భారత్‌లో అమలవుతున్న ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరుగుతున్న 78వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సదస్సును ఉద్దేశించి ఢిల్లీ నుంచి ఆయన నిన్న దృశ్య మాధ్యమం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా భారత్ లో 58 కోట్ల మందికి ఉచిత చికిత్సను అందిస్తున్నామని తెలుపుతూ...

వాయిస్ ..35.. సెకన్లు

---

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. జిల్లాలోని కుప్పంలో జరిగే శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో ముఖ్యమంత్రి పాల్గొని గంగమ్మ దర్శనం చేసుకోనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

---

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా

చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిన్న మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార శాఖమంత్రి కొలుసు పార్థ సారధి పాత్రికేయులకు వెల్లడిస్తూ,

వాయిస్ ..25 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్ లో జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దుకాణాల నుండే రేషన్ సరఫరా చేస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందజేస్తామని చెప్పారు. చౌక ధర దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

----------------------------

ఆంధ్రప్రదేశ్‌లో పంటలకు ప్రజలకు నష్టం కలిగించే మదపుటేనుగులను నియంత్రించేందుకు పెంపుడు కుంకీ ఏనుగులను ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్‌కు కర్ణాటక ప్రభుత్వం ఈరోజు అందజేయనుంది. కర్ణాటకలోని బెంగళూరులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్  ఏనుగులను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు. గతంలో జరిగిన ఒప్పందం మేరకు ఈ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ కు పంపనున్నారని అధికారులు తెలిపారు.

----------------------------

భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి కొత్త చట్టం పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. రైతులకు ఉపయోగపడేలా ఆధార్ తరహా భూధార్ కార్డును తీసుకువచ్చామని  ఈ సందర్భంగా మంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 27 సెకన్లు

----------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనాలను తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా కార్గిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన విక్రమ్ బాత్రా గురించి ఈ రోజు తెలుసుకుందాం.

వాయిస్ ... 40 సెకన్లు

----------------------------

బంగాళాఖాతంలో ఏర్పడిన  ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో రానున్న రెండు రోజుల  మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.  ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ  శాఖ అధికారి ఎల్ నారాయణ తెలియజేస్తూ,

వాయిస్ 30 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

-----------------------------

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో రాష్ట్రంలో వర్షాల పరిస్థితులపై ఆమె సమీక్ష సమావేశాన్ని గత రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పిడుగులు, వరదలపై ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

-----------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్–ఐపీఎల్‌లో భాగంగా ముంబై వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఈ రోజు క్రికెట్ మ్యాచ్ జరగనుంది. కాగా నిన్న ఢిల్లీ వేదికగా రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో రాజస్తాన్ విజయం సాధించింది.

-----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్ మనసులోని మాట" కార్యక్రమం 122వ సంచిక ఈనెల 25వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 117800 నెంబర్‌కు ఈనెల 23వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

=====================